TG/TEL/25/A3731

నిజం

దృష్టి తెలుగు న్యూస్

WANTED

రిపోర్టర్లు కావలెను

నిజం దృష్టి తెలుగు న్యూస్

దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సెల్: 9247842354

హైదరాబాద్ | ఎడిటర్: వరుదు సుజాత | సంపుటి:-1 | సంచిక:-256 | పేజీలు:-4 | సోమవారం 31-08-2026

SIMULTANEOUSLY PRINTED AT ADILABAD I HYDERABAD |NALGONDA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | WARANGAL | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ANANTAPUR | GUNTUR| KADAPA | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి

అసలు విషయం చెప్పిన మహేశ్ గౌడ్

- కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి హామీ ఇచ్చింది వాస్తవమేనన్న టీపీసీసీ చీఫ్
- రాజకీయ సమీకరణాల వల్లే పదవి ఇవ్వడంలో ఆలస్యం జరిగిందని వెల్లడి
- సెప్టెంబర్ నాటికి పార్టీలోని అన్ని సమస్యలు పరిష్కారమవుతాయని ధీమా

- అసంతృప్తులు, నామినేటెడ్ పదవుల భర్తీపై వచ్చే నెలలో స్పష్టత
- కాంగ్రెస్ ఒక మహాసముద్రమని, అభిప్రాయాలు చెప్పే స్వేచ్ఛ ఉంటుందని వ్యాఖ్య

తెలంగాణ కాంగ్రెస్‌లో నెలకొన్న అంతర్గత పరిణామాలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చింది నిజమేనని ఆయన అంగీకరించారు. అదే సమయంలో, - మిగతా 2 లో

'నగరం నడిబొడ్డున కాంగ్రెస్ భారీ భూ కుంభకోణం'

- సీఎం రేవంత్‌కు హరీశ్ లేఖ
- కాంగ్రెస్ సర్కార్ వందల కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములను
- ప్రైవేటు పరం చేయడానికి కుట్రలు చేస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు
- ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే తాము పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు.

హైదరాబాద్, ఆగస్టు 30: నగరం నడిబొడ్డున మరో భారీ భూ కుంభకోణానికి కాంగ్రెస్ సర్కార్ తెరలేపిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు సంచలన ఆరోపణలు చేశారు. ఆర్టీసీ క్రాస్ రోడ్, అజామాబాద్‌లో తెలంగాణ ఆయిల్‌ఫెడ్‌కు చెందిన - మిగతా 2 లో

169 కి.మీ వేగంతో జలప్రళయం దూసుకొస్తే ఇంకేం మిగులుతుంది!

- నేపాల్‌లో విరిగిపడిన భారీ మంచు కొండ
- గిరాంగ్ పోర్ట్‌ను పూర్తిగా తుడిచిపెట్టిన ప్రవాహం
- గంటకు 169 కిలోమీటర్ల వేగంతో దూసుకొచ్చిన వరద
- నదిలో పడటంతో 300 అడుగుల ఎత్తున ఎగిసిపడిన అలలు
- శాస్త్రవేత్తల నివేదికలో వెల్లడైన విపత్తు వివరాలు

నేపాల్‌లోని హిమాలయ పర్వత శ్రేణుల్లో ఊహించని రీతిలో పెను విపత్తు సంభవించడం తెలిసిందే. ఆ జలప్రళయం 700కి పైగా ప్రాణాలను బలిగొంది. సహాయక చర్యలు కొనసాగేకొద్దీ మృతుల సంఖ్య పెరుగుతోంది. భారీ మంచు దిబ్బ (గ్లేసియర్) కుప్పకూలడంతో ఏర్పడిన ప్రచండమైన - మిగతా 2 లో

హర్మూజ్ జలసంధి మా పూర్తి నియంత్రణలోనే: అమెరికా

- జులై నుంచి ఇరాన్ చమురు ఎగుమతులను పూర్తిగా అడ్డుకున్నామని వెల్లడి
- వాణిజ్య నౌకలకు రక్షణ కల్పిస్తున్నామన్న యూఎస్ సెంట్రల్ కమాండ్
- 'ఆపరేషన్ ఎకనామిక్ అవుట్‌కాస్ట్'లో భాగంగానే ఈ చర్యలని స్పష్టం చేసిన వైట్‌హౌస్

కీలకమైన హర్మూజ్ జలసంధి తమ పూర్తి నియంత్రణలోకి వచ్చిందని, అంతర్జాతీయ వాణిజ్య నౌకల రాకపోకలకు మార్గాన్ని - మిగతా 2 లో

నా జీవితాన్ని నరకం చేశారు

- ప్రధాని మోదీపై రుచికా సింగ్ సంచలన వీడియో
- ప్రధాని మోదీపై వ్యాఖ్యలతో మళ్లీ వార్తల్లోకి వచ్చిన రుచికా సింగ్
- నా జీవితాన్ని మోదీ నరకం చేశారంటూ కొత్త వీడియో విడుదల
- ఇటీవల బీజేపీ నిరసనల వేళ మోదీపైనా, ఆయన తల్లిపైనా తీవ్ర వ్యాఖ్యలు
- క్షమించమని కోరిన నోటితోనే.. ఇప్పుడు తగ్గేదే లేదంటున్న యువతి

ప్రధాని నరేంద్ర మోదీపై, ఆయన దివంగత తల్లిపై అసభ్యకర వ్యాఖ్యలు చేసి దేశవ్యాప్తంగా తీవ్ర వివాదంలో చిక్కుకున్న రుచికా సింగ్ మళ్లీ వార్తల్లో నిలిచింది. కొద్ది వారాల క్రితం క్షమించమని వేడుకున్న ఆమె, ఇప్పుడు "నా జీవితాన్ని మోదీ నరకం చేశారు" అంటూ తీవ్ర ఆరోపణలు చేస్తూ ఓ కొత్త వీడియోను విడుదల చేసింది. ఇందులో

జెండాను కాలితో తన్నుతూ ఖలిస్థానీల కండకావరం

- న్యూయార్క్‌లో ఖలిస్థానీ మద్దతుదారుల దుశ్చర్య
- భారత జాతీయ పతాకాన్ని కాలితో తొక్కిన ఆందోళనకారులు
- ఘటనపై తీవ్రంగా స్పందించిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు
- దేశాన్ని, జెండాను అవమానిస్తే సహించేది లేదని స్ట్రాంగ్ వార్నింగ్
- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలు

అమెరికాలో ఖలిస్థానీ మద్దతుదారులు మరోసారి రెచ్చిపోయారు. భారత జాతీయ - మిగతా 2 లో

తలక్రిందులుగా తపస్సు చేసినా వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసినా సంక్షేమం ఆగలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు
- నూతనకల్, మద్దిరాల మండలాల్లో 15 గ్రామాల్లో సుమారు
- మూడు వేల ఎకరాలకు సంబంధించిన భూమి పట్టాలను ఇస్తున్నామన్నారు.

సూర్యాపేట, ఆగస్టు 29: ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా - మిగతా 2 లో

విజయసాయిరెడ్డిని కేఏ పాల్ తో పోల్చిన బొత్స

- ఈ కామెంట్లపై తీవ్రంగా స్పందించిన మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ
- విజయసాయి రెడ్డిని కేఏ పాల్‌తో పోల్చుతూ ఘాటు విమర్శ
- ఆయన వ్యాఖ్యలతో సమయం వృథా చేసుకోవద్దని పార్టీ శ్రేణులకు సూచన
- విజయసాయి వ్యాఖ్యలతో వైసీపీలో బయటపడిన అంతర్గత విభేదాలు

మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలు వైసీపీ నాయకత్వాన్ని తీవ్ర ఆగ్రహానికి గురిచేశాయి. - మిగతా 2 లో

30 ఏళ్ల కలను సాకారం చేయనున్న చంద్రబాబు షెడ్యూల్ ఇదే!

- రేపు వెలిగొండ ప్రాజెక్ట్ తొలి దశను ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు
- 30 ఏళ్ల క్రితం శంకుస్థాపన చేసిన ప్రాజెక్టును పూర్తి చేయడంపై సర్వత్రా హర్షం
- తొలి దశలో 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు, 4 లక్షల మందికి తాగునీరు
- కరువు పీడిత ప్రాంతాల అభివృద్ధికి రెక్కలు వస్తాయని ఆశాభావం
- 'వెలిగొండ జలసిరులు-అభివృద్ధికి రెక్కలు' పేరుతో ఘనంగా వేడుకలు

ఉమ్మడి ప్రకాశం జిల్లా వాసుల దశాబ్దాల నిరీక్షణకు తెరపడనుంది. కరవు నేలకు కృష్ణమ్మ జలాలు పరుగులెత్తనున్నాయి. మార్కాపురం జిల్లాతో పాటు ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లోని కరవు పీడిత ప్రాంతాల తలరాతను మార్చగల వెలిగొండ ప్రాజెక్టు తొలి దశ ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం మార్కాపురం జిల్లాలో పర్యటించి, ప్రాజెక్టు తొలి దశను (ఫేజ్-1) లాంఛనంగా ప్రారంభించి జాతికి అంకితం చేయనున్నారు. మూడు దశాబ్దాల

అంబటి రాంబాబుకు ఫోన్ చేసిన జగన్

- అపోలోలో చికిత్స పొందుతున్న అంబటి రాంబాబు
- గుండెకు రెండు స్టెంట్లు వేసినట్లు వెల్లడి
- ఫోన్‌లో పరామర్శించిన మాజీ సీఎం వైఎస్ జగన్
- ఆరోగ్యం నిలకడగా ఉందని, త్వరలో డిశ్చార్జ్ అవుతానని వెల్లడి
- రెండు రోజుల్లో సత్తెనపల్లి వస్తానని చెప్పిన అంబటి

మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అంబటి రాంబాబును ఆ పార్టీ అధినేత, - మిగతా 2 లో

విజయసాయిరెడ్డిని కేఏ పాల్ తో పోల్చిన బొత్స

మొదటిపేజీ తరువాయి - వైసీపీలో సజ్జల రామకృష్ణారెడ్డి నెంబర్ 1 అని, జగన్ నెంబర్ 2 అని ఆయన వ్యాఖ్యలు చేయడం తెలిసిందే. ఈ క్రమంలో, పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ.. విజయసాయి రెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "విజయసాయి రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలను పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదని నేను స్పష్టంగా చెబుతున్నాను. ఆయన మాటలను సీరియస్‌గా తీసుకోవాల్సిన పని లేదు. రాజకీయాల్లో ఇలాంటి వాళ్లు వస్తూ పోతూ ఉంటారు. ఇంతకుముందు మనకు కేఏ పాల్ ఒకరు ఉండేవారు, ఆయన ఏదేదో మాట్లాడుతుండేవారు. ఇప్పుడు విజయసాయిరెడ్డి రెండో వ్యక్తిగా తయారయ్యారు. ఆయన మాటలకు విలువ ఇచ్చి స్పందించడం అంటే మన సమయాన్ని మనం వృథా చేసుకోవడమే. చూడండి, శుభ్రంగా సాయంత్రం వేళ ప్రశాంతంగా కూర్చున్నాం. ఇలాంటి సమయంలో ఆ పనికిమాలిన మాటల గురించి ఎందుకు మాట్లాడాలి? దానివల్ల నా సమయం వృథా అవ్వడమే కాకుండా, అసలు విషయాలైన ప్రజా సమస్యల నుంచి మన దృష్టి మళ్లుతుంది. ప్రజల సమస్యలు ఎన్నో ఉన్నాయి, వాటిపై దృష్టి పెట్టాలి. అంతేకానీ, ఇలాంటి వాటి కోసం కాదు. ఆయనకేదో అది పెద్ద విషయంలా అనిపిస్తే, దానికోసం ఒక ప్రెస్ మీట్ పెట్టుకోమనండి. బహిరంగంగా చెప్పుకోమనండి. అంతేగానీ, దానికోసం మేం సమయం కేటాయించం. అనవసరంగా ఇలాంటి విషయాల గురించి చర్చించి మన విలువైన సమయాన్ని పాడుచేసుకోవడం ఎందుకు? కాబట్టి, ఆ విషయం గురించి మళ్లీ మళ్లీ అడిగి మీ సమయం, నా సమయం వృథా చేయొద్దని కోరుతున్నాను" అని బొత్స పేర్కొన్నారు.

అంబటి రాంబాబుకు ఫోన్ చేసిన జగన్

మొదటిపేజీ తరువాయి - మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఫోన్‌లో పరామర్శించారు. గుండె సంబంధిత సమస్యతో హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రిలో చేరిన అంబటి రాంబాబుకు వైద్యులు రెండు స్టెంట్లు అమర్చారు. ఈ నేపథ్యంలో జగన్ ఆయనకు ఫోన్ చేసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తనకు అందించిన చికిత్స వివరాలను అంబటి రాంబాబు జగన్‌కు వివరించారు. అనూహ్యంగా ఆసుపత్రికి రావాల్సి వచ్చిందని, వైద్య పరీక్షల అనంతరం రెండు స్టెంట్లు వేసినట్లు తెలిపారు. అపోలో వైద్యులు తనకు మెరుగైన చికిత్స అందించారని, ప్రస్తుతం తన ఆరోగ్యం నిలకడగా ఉందని ఆయన చెప్పారు. త్వరలోనే తాను ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అవుతానని జగన్‌కు వివరించారు. ప్రస్తుతం అంబటి రాంబాబును వైద్యుల పర్యవేక్షణలో ఉంచారు. ఒకటి రెండు రోజుల్లోనే సత్తెనపల్లికి వస్తానని అంబటి పేర్కొనడంతో, ఆయన ఆరోగ్యం వేగంగా కుదుటపడుతున్నట్లు తెలుస్తోంది.

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి

మొదటిపేజీ తరువాయి - పార్టీలో నెలకొన్న చిన్న చిన్న అసంతృప్తులు, నామినేటెడ్ పదవుల భర్తీ వంటి అంశాలన్నీ సెప్టెంబర్ నాటికి కొలిక్కి వస్తాయని స్పష్టం చేశారు. పార్టీలోని నాయకుల అసంతృప్తిపై మహేశ్ గౌడ్ మాట్లాడుతూ.. "కాంగ్రెస్ పార్టీ ఒక మహాసముద్రం లాంటిది. ఇక్కడ నాయకులకు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేసే అవకాశం ఉంటుంది. అయితే, అదే సమయంలో పార్టీ క్రమశిక్షణ కూడా అంతే ముఖ్యం" అని పేర్కొన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చామని, అయితే కొన్ని రాజకీయ సమీకరణాల కారణంగా ఆలస్యం జరిగిందని వివరించారు. రాజకీయాల్లో ఉన్నప్పుడు ఓపిక చాలా అవసరమని ఆయన సూచించారు. మంత్రులు కొండా సురేఖ, చిన్నారెడ్డి వంటి నేతల విషయంలో నెలకొన్న వివాదాలపై అడిగినప్పుడు, ఆ అంశాలను పార్టీ అధిష్ఠానం చూసుకుంటోందని మహేశ్ గౌడ్ తెలిపారు. పార్టీలో ఏవైనా భేదాభిప్రాయాలు ఉంటే వాటిని కూర్చొని మాట్లాడుకుని పరిష్కరించుకుంటామని, సమన్వయంతో ముందుకు సాగుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సెప్టెంబర్ నెలలో పార్టీలోని సమస్యలన్నీ పూర్తిగా పరిష్కారమవుతాయని, నాయకుల అసంతృప్తి తొలగిపోతుందని, నామినేటెడ్ పదవుల భర్తీ కూడా పూర్తవుతుందని ఆయన స్పష్టం చేశారు. మహేశ్ గౌడ్ చేసిన ఈ వ్యాఖ్యలతో తెలంగాణ రాజకీయాల్లో మరోసారి మంత్రివర్గ విస్తరణపై చర్చ ఊపందుకుంది. సెప్టెంబర్‌లో జరగబోయే కేబినెట్ విస్తరణలో రాజగోపాల్ రెడ్డికి బెర్త్ ఖాయమనే ఊహాగానాలు బలపడ్డాయి.

తలక్రిందులుగా తపస్సు చేసినా.. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే: మంత్రి పొంగులేటి

మొదటిపేజీ తరువాయి - చేసినా సంక్షేమం ఆగలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈరోజు(శనివారం) మీడియాతో మాట్లాడుతూ.. జిల్లాలోని నూతనకల్, మద్దిరాల మండలాల్లో 15 గ్రామాల్లో సుమారు మూడు వేల ఎకరాలకు సంబంధించిన భూమి పట్టాలను అందజేస్తున్నామన్నారు. పిల్లల చదువు కోసం, అవసరాల కోసం భూమిని అమ్ముకొనే అవకాశం లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని తన దృష్టికి తీసుకవచ్చారని తెలిపారు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది కాబట్టే పట్టాదార్ పాస్‌బుక్కులను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. 'మీరు తలక్రిందులుగా తపస్సు చేసినా మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుంది' అని మంత్రి స్పష్టం చేశారు. 63 వేల కోట్ల ఆడబిడ్డలకు సున్నా వడ్డీకి రుణాలు ఇచ్చామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడత ఇందిరమ్మ ఇళ్లు అందించామని తెలిపారు. సర్వే కోసం 70 రెవెన్యూ గ్రామాలను తీసుకున్నామని.. ఈ సర్వేతో దొంగ పట్టాలను గుర్తించవచ్చని చెప్పారు. రాబోయే సంవత్సరన్నర కాలంలో ప్రతి అంగుళం సర్వే చేస్తామన్నారు. పేదలకు ఇళ్లు ఇస్తే ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని ప్రతిపక్షాలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

జెండాను కాలితో తన్నుతూ ఖలిస్థానీల కండకావరం

మొదటిపేజీ తరువాయి - పతాకాన్ని దారుణంగా అవమానించారు. ఈ ఘటనపై కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు వారికి గట్టి హెచ్చరిక జారీ చేశారు. దేశాన్ని, జాతీయ జెండాను అవమానిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. వివరాల్లోకి వెళ్తే, న్యూయార్క్‌లో ఆర్ఎస్ఎస్ చీఫ్ పాల్గొన్న ఓ కార్యక్రమం వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. అక్కడికి చేరుకున్న కొందరు ఖలిస్థానీ సానుభూతిపరులు ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలో వారు భారత జాతీయ జెండాను కిందపడేసి, కాళ్లతో తొక్కారు. అంతటితో ఆగకుండా జెండాను చించివేస్తూ దురుసుగా ప్రవర్తించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఈ వీడియోలపై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ఎక్స్ వేదికగా స్పందించారు. ఖలిస్థానీలకు తీవ్ర స్థాయిలో హెచ్చరికలు జారీ చేశారు. "మీకు ఆర్ఎస్ఎస్‌ను, బీజేపీని, కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించే స్వేచ్ఛ ఉంది. కానీ మన దేశాన్ని అవమానించవద్దు. జాతీయ జెండాను అగౌరవపరచవద్దు. అది మీకు చాలా ప్రమాదకరం" అని ఆయన తన పోస్టులో స్పష్టం చేశారు విదేశీ గడ్డపై భారత జాతీయ పతాకానికి జరిగిన ఈ అవమానంపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. దేశ గౌరవానికి భంగం కలిగించే ఇలాంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని కేంద్రం ఈ హెచ్చరిక ద్వారా తేల్చిచెప్పినట్టయింది.

169 కి.మీ వేగంతో జలప్రళయం దూసుకొస్తే ఇంకేం మిగులుతుంది!

మొదటిపేజీ తరువాయి - కొనసాగేకొద్దీ మృతుల సంఖ్య పెరుగుతోంది. భారీ మంచు దిబ్బ (గ్లేసియర్) కుప్పకూలడంతో ఏర్పడిన ప్రచండమైన ప్రవాహం ఓ ప్రాంతాన్ని పూర్తిగా తుడిచిపెట్టేసింది. గంటకు 169 కిలోమీటర్ల వేగంతో దూసుకొచ్చిన ఈ మంచు, రాళ్ల వరద సృష్టించిన బీభత్సం వివరాలను శాస్త్రవేత్తలు తమ నివేదికలో వెల్లడించారు. వారి కథనం ప్రకారం, లాంగ్‌టాంగ్ లిరుంగ్ పర్వత శ్రేణిలో సుమారు 16,700 అడుగుల ఎత్తు నుంచి ఓ భారీ మంచు శిఖరం విరిగిపడింది. దాదాపు 1.5 కిలోమీటర్ల వెడల్పు ఉన్న ఈ మంచు పర్వతం, భారీగా రాళ్లు, మట్టి సహా సమీపంలోని నదిలో కుప్పకూలింది. దీంతో నదిలో సుమారు 300 అడుగుల ఎత్తున ఓ రాకాసి అల ఏర్పడింది. ఈ భీకర ప్రవాహం అసాధారణ వేగంతో పర్వత లోయల గుండా ప్రయాణించింది. గంటకు 169 కిలోమీటర్ల వేగంతో దూసుకొచ్చిన ఈ మంచు, బురద, రాళ్ల మిశ్రమ ప్రవాహం ధాటికి దాని మార్గంలోని గిరాంగ్ పోర్ట్ అనే ప్రాంతం పూర్తిగా జలసమాధి అయింది. క్షణాల్లోనే ఈ ప్రాంతం రూపురేఖలు లేకుండా సర్వనాశనమైందని శాస్త్రవేత్తలు వివరించారు. హిమాలయాల్లో వాతావరణ మార్పుల కారణంగా ఇలాంటి విపత్తులు సంభవిస్తున్నాయని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నా జీవితాన్ని నరకం చేశారు

మొదటిపేజీ తరువాయి - ప్రధానిపై తీవ్ర పదజాలం వాడుతూ, తాను వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేయడం సంచలనం రేపుతోంది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ కొత్త వీడియోలో ఆమె మాట్లాడుతూ, "మోదీ నా జీవితాన్ని నరకప్రాయం చేశారు. నాకు స్వేచ్ఛ లేదు. ఎక్కడికి వెళ్లినా ముఖం దాచుకోవాల్సి వస్తోంది. ఓ 15 ఏళ్ల బాలికను చిత్రహింసలకు గురిచేశారు. ఇకపై నేను కోల్పోవడానికి ఏమీ లేదు" అని ఆవేదన వ్యక్తం చేసింది. ప్రధానిని 'పిరికివాడు' అని సంబోధిస్తూ, తాను ఈ పోరాటంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని తేల్చి చెప్పింది. కొద్ది వారాల క్రితం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాక్‌రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో జరిగిన నిరసనలో రుచికా సింగ్.. ప్రధాని మోదీపై, ఆయన తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై నోయిడా పోలీసులు జూలై 29న జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేయగా, కేసును ఢిల్లీ పోలీసులకు బదిలీ చేశారు. అప్పట్లో తాను 15 ఏళ్ల బాలికనని, స్నేహితులతో కలిసి నిరసనకు వెళ్లి ఆవేశంలో అలా మాట్లాడానని, మోదీ క్షమించే వరకు క్షమాపణలు కోరుతూనే ఉంటానని మరో వీడియోలో ఆమె పేర్కొంది. ఈ వివాదంపై ప్రధాని మోదీ స్వయంగా స్పందించి, యువత పట్ల ఉదారంగా ఉండాలని సూచించడంతో, ఆమెపై కేసును ఉపసంహరించుకున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే, ఇప్పుడు మళ్లీ ఆమె తిరుగుబాటు ధోరణితో మాట్లాడటం చర్చనీయాంశమైంది. కాగా, ఈ కొత్త వీడియో ఎక్కడ, ఎప్పుడు రికార్డ్ చేశారనే దానిపై స్పష్టత లేదు. వీడియోలో ఉన్నది నిజంగా రుచికా సింగేనా, ఆమె వయసు ఎంత అనే దానిపై కూడా అధికారికంగా ఎలాంటి నిర్ధారణ లేదు. ఈ వీడియో ప్రామాణికతను స్వతంత్రంగా ధృవీకరించలేదని, అందువల్ల దీనిలోని ఆరోపణలను కేవలం ఆరోపణలుగానే చూడాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ కొత్త క్లిప్ సోషల్ మీడియాలో మరోసారి భిన్నాభిప్రాయాలకు దారితీసింది.

'నగరం నడిబొడ్డున కాంగ్రెస్ భారీ భూ కుంభకోణం'

మొదటిపేజీ తరువాయి - రూ.500 కోట్ల విలువైన ప్రభుత్వ భూములను రేవంత్ సర్కార్ రూ.87 కోట్లకే ప్రైవేటు పరం చేయడానికి కుట్ర పన్నుతోందని ఆయన ఆరోపించారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు బహిరంగ లేఖ రాశారు. నగరం నడిబొడ్డున ఉన్న ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడానికి ప్రభుత్వం సిద్ధమైందని ఆయన లేఖలో పేర్కొన్నారు. కాంగ్రెస్ తన నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని లేకుంటే తాము పోరాటానికి దిగుతామని హెచ్చరించారు. దశాబ్దాలుగా ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఆస్తులను కమీషన్ల కోసం పాలకులు ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తున్నారని మండిపడ్డారు. 'ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసిన రేవంత్ సర్కార్.. రియల్ ఎస్టేట్ ఏజెన్సీగా మారిపోయింది. రూ.500 కోట్ల విలువ చేసే ఆయిల్‌ఫెడ్ భూములను కేవలం రూ.87 కోట్లకు ప్రైవేటు పరం చేయడానికి సిద్ధమైంది' అని హరీశ్ లేఖలో రాసుకొచ్చారు. ఆ సొమ్మును చెల్లించేందుకు ఆయిల్‌ఫెడ్ సిద్ధంగానే ఉందని, అయినా వారిని కాదని ప్రైవేటు వ్యక్తులకే భూములను ఇచ్చేందుకు ప్రభుత్వం ఎందుకు ఉత్సాహం చూపిస్తోందని ఆయన ప్రశ్నించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఏనాడూ ప్రైవేట్ శక్తులకు తలొగ్గకుండా వందల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ ఆస్తిని చిత్తశుద్ధితో కాపాడామని, ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే.. పేదల పొట్టగొట్టి పెద్దలకు పల్లీలు, బఠాణీల్లా వేల కోట్ల రూపాయల భూములు పంచుతోందని ఘాటు విమర్శలు చేశారు. 1987లో సుప్రీంకోర్టు ప్రైవేట్ సంస్థకు మొట్టికాయలు వేసి ప్రభుత్వానిదే హక్కు అని తేల్చినా.. కమీషన్ల కోసం కాంగ్రెస్ నేతలు తీర్పులనే తుంగలోకి తొక్కారని ధ్వజమెత్తారు. ఒకవైపు సామాన్యుల ఇళ్లను 22ఏ జాబితాలో పెట్టి వేధిస్తున్న ప్రభుత్వం.. మరోవైపు ఖరీదైన ప్రభుత్వ భూములను కమీషన్ల కోసం కారుచౌకగా ప్రైవేట్‌కు ధారాదత్తం చేస్తోందని ఫైరయ్యారు. ఇలా స్వార్థం కోసం ఇష్టారాజ్యంగా ఆస్తులు అమ్ముకుంటూ పోతే భవిష్యత్తులో గుడికి, బడికి, చివరికి శ్మశానానికి కూడా రాష్ట్రంలో స్థలం మిగలదని మండిపడ్డారు. తక్షణమే ముఖ్యమంత్రి ఈ అక్రమ కేటాయింపును రద్దుచేసి, ఆ భూమిని ఆయిల్‌ఫెడ్‌కే దక్కేలా ఫ్రీహోల్డ్ హక్కులు కల్పించాలని హరీశ్‌రావు సూచించారు. ప్రజల సొత్తును ప్రైవేట్ వ్యక్తులకు దోచిపెడితే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని, ఈ నిర్ణయం వెనక్కి తీసుకునే వరకు మహా పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు.

30 ఏళ్ల కలను సాకారం చేయనున్న చంద్రబాబు.. షెడ్యూల్ ఇదే!

మొదటిపేజీ తరువాయి - ల్లాలో పర్యటించి, ప్రాజెక్టు తొలి దశను (ఫేజ్-1) లాంఛనంగా ప్రారంభించి జాతికి అంకితం చేయనున్నారు. మూడు దశాబ్దాల క్రితం, 1996 మార్చి 5న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఇదే ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన చంద్రబాబు, ఇప్పుడు తన చేతుల మీదుగానే తొలి దశను ప్రారంభించనుండటం ఒక చారిత్రక ఘట్టంగా నిలవనుంది. 'వెలిగొండ జలసిరులు-అభివృద్ధికి రెక్కలు' పేరుతో ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోంది.

జీవనాధార ప్రాజెక్టుతో కొత్త అధ్యాయం

తీవ్ర వర్షాభావం, అడుగంటిన భూగర్భ జలాలు, ఫ్లోరైడ్ భూతంతో దశాబ్దాలుగా అల్లాడుతున్న పశ్చిమ ప్రకాశం ప్రాంతానికి వెలిగొండ కేవలం ఒక సాగునీటి ప్రాజెక్టు కాదు, అదొక జీవనాధారం. శ్రీశైలం జలాశయం నుంచి గ్రావిటీ ద్వారా కృష్ణా జలాలను నల్లమలసాగర్‌కు తరలించి, అక్కడి నుంచి కాలువల ద్వారా సాగు, తాగునీటి అవసరాలు తీర్చడమే ఈ ప్రాజెక్టు లక్ష్యం. తొలి దశ ప్రారంభంతో 10.70 టీఎంసీల కృష్ణా జలాలను విడుదల చేయనున్నారు. దీని ద్వారా తక్షణమే 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు, సుమారు 4 లక్షల మంది ప్రజలకు సురక్షిత తాగునీరు అందనుంది. ప్రాజెక్టు పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే మొత్తం 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు, 30 మండలాల్లోని సుమారు 23 లక్షల మందికి తాగునీటి భద్రత లభిస్తుంది. ఈ జలాలు అందుబాటులోకి రావడంతో వ్యవసాయ రంగంలో అనిశ్చితి తొలగిపోయి, వివిధ రకాల పంటలు పండించేందుకు మార్గం సుగమమవుతుంది. భూగర్భ జలాలపై ఒత్తిడి తగ్గి, ఉద్యానవనం, ఆగ్రో ప్రాసెసింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి అనుబంధ రంగాల అభివృద్ధికి ఊతమిస్తుంది. తద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరిగి, వలసలకు శాశ్వతంగా అడ్డుకట్ట పడనుంది.

సంకల్పం నుంచి సాకారం వరకు... 30 ఏళ్ల ప్రయాణం

1996లో చంద్రబాబు శంకుస్థాపన చేసిన ఈ ప్రాజెక్టు ప్రయాణం అంత సులభంగా సాగలేదు. సొరంగాల నిర్మాణం, భూసేకరణ, నిర్వాసితులకు పునరావాసం వంటి క్లిష్టమైన సాంకేతిక, ఆర్థిక సవాళ్లను అధిగమిస్తూ పనులు కొనసాగాయి. 2024లో కూటమి ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన వెంటనే, వెలిగొండను అత్యంత ప్రాధాన్యతా ప్రాజెక్టుగా గుర్తించి పనులను పరుగులు పెట్టించింది. ముఖ్యంగా, ప్రాజెక్టు పురోగతికి అడ్డంకిగా మారిన నిర్వాసితుల పరిహారంపై ప్రత్యేక దృష్టి సారించింది. కేవలం 48 రోజుల వ్యవధిలోనే నిర్వాసిత కుటుంబాలకు రూ.768 కోట్ల పరిహారాన్ని చెల్లించి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని చాటుకుంది. అంతేకాకుండా, గెజిట్, జాబితాలలో పేర్లు లేని వారికి రూ.169 కోట్లు, 2019 తర్వాత 18 ఏళ్లు నిండిన యువతకు రూ.2 లక్షల చొప్పున అదనపు పరిహారం ప్రకటించి వారిలో భరోసా నింపింది. 'శంకుస్థాపన చేసింది చంద్రబాబే, ప్రారంభిస్తున్నదీ చంద్రబాబే' అనే అరుదైన ఘట్టానికి ఆగస్టు 31వ తేదీ వేదిక కానుండటంతో స్థానిక ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

ముఖ్యమంత్రి పర్యటన వివరాలు

సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు మార్కాపురం జిల్లాలో ఈ క్రింది షెడ్యూల్ ప్రకారం పర్యటించనున్నారు:

ఉదయం 9:30: ఉండవల్లి నివాసం నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరుతారు.

ఉదయం 10:15: మార్కాపురం జిల్లా, దోర్నాల మండలం, గంటవానిపల్లి హెలిప్యాడ్‌కు చేరుకుంటారు.

ఉదయం 10:25: రోడ్డు మార్గంలో వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవ వేదిక వద్దకు చేరుకుంటారు.

ఉదయం 10:35 - 11:20: ప్రత్యేక పూజలు నిర్వహించి, పైలాన్‌ను ఆవిష్కరించి, గేట్లను ప్రారంభించి కృష్ణా జలాలను విడుదల చేస్తారు.

ఉదయం 11:30: గంటవానిపల్లిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభా ప్రాంగణానికి చేరుకుని ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు.

మధ్యాహ్నం 1:30: సభ అనంతరం తిరుగు ప్రయాణమవుతారు.

మధ్యాహ్నం 2:15: ఉండవల్లి నివాసానికి చేరుకుంటారు.

ఈ చారిత్రక ఘట్టంతో మార్కాపురం సహా రాయలసీమ కరవు పీడిత ప్రాంతాల అభివృద్ధికి కొత్త అధ్యాయం మొదలవుతుందని ప్రజలు గట్టిగా విశ్వసిస్తున్నారు.

హార్మూజ్ జలసంధి మా పూర్తి నియంత్రణలోనే: అమెరికా

మొదటిపేజీ తరువాయి - సురక్షితం చేశామని అమెరికా ప్రకటించింది. ఇరాన్ నుంచి చమురు ఎగుమతులను సంపూర్ణంగా నిలువరించినట్లు శ్వేతసౌధం ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. గతంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను ధ్రువీకరిస్తూ ఈ వివరాలను వెల్లడించింది. అమెరికా సెంట్రల్ కమాండ్ (సెంట్‌కామ్) నివేదికను ఉటంకిస్తూ వైట్‌హౌస్ ఈ గణాంకాలను వెల్లడించింది. అంతర్జాతీయ నౌకాయాన మార్గాల్లో ఇరాన్ ఏర్పాటు చేసిన మైన్‌లను తొలగించి, ఇప్పటివరకు సుమారు 1,500 వాణిజ్య నౌకలకు పటిష్ఠమైన రక్షణ కల్పించినట్లు పేర్కొంది. ఈ నౌకల ద్వారా దాదాపు 75 కోట్ల బ్యారెళ్ల ముడి చమురు ప్రపంచ మార్కెట్లకు సురక్షితంగా చేరిందని వివరించింది. జూలైలో దిగ్బంధనం పునఃప్రారంభమైనప్పటి నుంచి ఇరాన్ నుంచి ఎలాంటి చమురు ఎగుమతులు జరగలేదని, నిబంధనలు ఉల్లంఘించేందుకు ప్రయత్నించిన 75 నౌకలను వెనక్కి పంపినట్లు స్పష్టం చేసింది. "హార్మూజ్ జలసంధిని ప్రస్తుతం యునైటెడ్ స్టేట్స్ నేవీ మాత్రమే నియంత్రిస్తోంది. మా దిగ్బంధనం ఉక్కు గోడలాంటిది. 100 శాతం జలసంధి మా ఆధీనంలో ఉంది" అని ట్రంప్ గతంలో చేసిన వ్యాఖ్యలను వైట్‌హౌస్ ఈ సందర్భంగా గుర్తుచేసింది. 'ఆపరేషన్ ఎకనామిక్ అవుట్‌కాస్ట్'లో భాగంగా ఇరాన్ ఆదాయ మార్గాలను దెబ్బతీయడానికే ఈ దిగ్బంధనాన్ని కొనసాగిస్తున్నట్లు పేర్కొంది. పర్షియన్ గల్ఫ్‌ను అరేబియా సముద్రంతో కలిపే హార్మూజ్ జలసంధి వ్యూహాత్మకంగా అత్యంత కీలకమైంది. భారత్‌తో సహా అనేక దేశాల ఇంధన భద్రతకు ఈ మార్గం ఎంతో ప్రధానం. అంతర్జాతీయ సమాజానికి ఇరాన్ నుంచి ముప్పు తొలగిపోయే వరకు ఒత్తిడి కొనసాగుతుందని అమెరికా స్పష్టం చేసింది. అయితే, ఈ పరిణామాలపై ఇరాన్ నుంచి తక్షణమే ఎలాంటి స్పందన రాలేదు.ద్వారా దాదాపు 75 కోట్ల బ్యారెళ్ల ముడి చమురు ప్రపంచ మార్కెట్లకు సురక్షితంగా చేరిందని వివరించింది.

వెనెజువెలాతో అమెరికా చారిత్రాత్మక ఆయిల్ డీల్

మొదటిపేజీ తరువాయి - నియంత్రణలోకి తీసుకుంటుందని వెల్లడించారు. "ప్రపంచ చరిత్రలోనే అతిపెద్ద చమురు ఒప్పందం"గా దీనిని ఆయన అభివర్ణించారు. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో, రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్, వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ మధ్య జరిగిన చర్చల ఫలితంగా ఈ ఒప్పందం సాకారమైందని ట్రంప్ తన సోషల్ మీడియా పోస్ట్‌లో తెలిపారు. అమెరికాలో గ్యాస్ ధరలు విపరీతంగా పెరుగుతున్న తరుణంలో ఈ ప్రకటనకు ప్రాధాన్యత ఏర్పడింది. ఇరాన్‌తో అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం ఆరు నెలలుగా కొనసాగుతుండటంతో, హార్మూజ్ జలసంధి గుండా చమురు రవాణాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో అమెరికాలో గ్యాస్ ధరలు ఆకాశాన్నంటాయి. ప్రస్తుతం గ్యాలన్ గ్యాస్ ధర 4.09 డాలర్లుగా ఉండగా, గత ఏడాది ఇదే సమయానికి అది 3.21 డాలర్లుగా ఉండేది. దీంతో అమెరికా తన వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలను వాడాల్సి వచ్చింది. ఈ నిల్వలు 2026 ప్రారంభం నుంచి 100 మిలియన్ బ్యారెళ్లకు పైగా తగ్గి, 300 మిలియన్ బ్యారెళ్ల దిగువకు పడిపోయాయి. సుమారు 9 నెలల క్రితం అమెరికా సైన్యం వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను అరెస్ట్ చేసి, మాదకద్రవ్యాల అక్రమ రవాణా ఆరోపణలపై విచారణ కోసం అమెరికాకు తరలించింది. అనంతరం తాత్కాలిక అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన డెల్సీ రోడ్రిగ్జ్, దేశ చమురు రంగాన్ని ప్రైవేటీకరణకు అనుమతిస్తూ చట్టం చేశారు. దశాబ్దాల సోషలిస్ట్ పాలనకు ఇది పూర్తి విరుద్ధం. ఈ మార్పే తాజా ఒప్పందానికి మార్గం సుగమం చేసింది. ఈ ఒప్పందం ద్వారా వెనెజువెలాలోకి 100 బిలియన్ డాలర్ల ప్రైవేట్ పెట్టుబడులు వస్తాయని, అమెరికాలో గ్యాస్ ధరలు తగ్గుతాయని మార్కో రూబియో 'ఎక్స్'లో పేర్కొన్నారు. అయితే, దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురైన మౌలిక సదుపాయాల కారణంగా వెనెజువెలాలో పెట్టుబడులు పెట్టేందుకు అమెరికన్ ఆయిల్ కంపెనీలు ఎంతవరకు ముందుకొస్తాయనేది వేచి చూడాలి. గతంలో ఎక్సాన్‌మొబిల్ సీఈఓ డారెన్ వుడ్స్, వెనెజువెలాను 'పెట్టుబడులకు అనర్హమైన దేశం'గా అభివర్ణించారు. ప్రపంచంలోనే అతిపెద్ద చమురు నిల్వలు (సుమారు 303 బిలియన్ బ్యారెళ్లు) ఉన్నప్పటికీ, మౌలిక సదుపాయాల కొరతతో వెనెజువెలా ప్రస్తుతం ప్రపంచ ఉత్పత్తిలో కేవలం 1% మాత్రమే ఉత్పత్తి చేస్తోంది.

ప్రభుత్వ భూమి పదిలమేనా.... కబ్జాకు గురవుతుందా

కాపాడాల్సిన బాధ్యత రెవెన్యూ శాఖ, జిల్లా కలెక్టర్, స్థానిక అధికార యంత్రాంగం

శాయంపేట మండలం **ఆగస్టు 30 నిజం న్యూస్:** శాయంపేట మండల పరిధిలో పెద్ద కోడెపాక శివారులో భూముల వ్యవహారం ఇప్పుడు చర్చనీయంగా మారింది భూమి సర్వే నంబర్ 632,633 సర్వే నంబర్ లలో గల ప్రభుత్వ భూమి పదిలమేనా.... కబ్జాకు గురవుతుందా.... అనే అనుమానం గ్రామ ప్రజలకు ఏర్పడుతుంది.జాతీయ రహదారికి కొంత దూరంలో ఉన్న ఆ ప్రభుత్వ భూమిని ఓ వ్యక్తి దాదాపు 2 ఎకరాల వరకు తన స్వంత ఖర్చులతో చదును చేపించినట్లు విశ్వసనీయ సమాచారం.దర్జాగా ప్రభుత్వ భూమిని చదును చేయడంతో కబ్జాకు గురి అవుతుంది కావచ్చని చూసేవారు ఆశ్చర్యపడుతున్నారు.ప్రభుత్వ భూములు, ప్రజా ఆస్తులను అన్యాక్రాంతం కాకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రధానంగా రెవెన్యూ శాఖ, జిల్లా కలెక్టర్, మరియు స్థానిక అధికార యంత్రాంగంపై ఉంటుంది.తెలంగాణలో ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం ప్రభుత్వం పలు సెక్షన్ల నిబంధనలను కఠినంగా అమలు చేస్తోంది. అధికారులు స్పందించి ప్రభుత్వ భూమికి గుర్తింపులు గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి కాపాడాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. భూమి ప్రభుత్వానిదే అయితే దానికి రక్షణ ఎందుకు లేదు? ప్రవేటు భూమి అయితే దానికి సంబంధించిన హక్కుల పత్రాలు ఏమిటి ఇంతకాలం రాళ్లు రప్పలతో ఉన్న భూమిపై ఇప్పుడు ఇంతటి వివాదం ఎందుకు మొదలైంది రెవెన్యూ అధికారుల సహకారం లేకుండా ఇలాంటి వ్యవహారాలు సాధ్యమేనా అనే అనుమానాలను కొందరు స్థానికులు వ్యక్తం చేస్తున్నారు అయితే ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు స్పందించి వాస్తవాలు వెల్లడించాల్సిన అవసరం ఉంది ఇంతకీ భూమి ఎవరిది నిర్వహించిన వ్యక్తులకు సంబంధించిన భూమా ప్రభుత్వ ఉద్యోగి కుటుంబానికి చెందిన ప్రైవేటు భూమా లేక నిజంగానే ప్రభుత్వ భూమా ప్రభుత్వ భూమి అయితే దానిపై హక్కు ఎవరికీ ఉంది? పేదలు అక్కడ గుడిసెలు వేసుకునేందుకు ప్రయత్నిస్తే వారిని అడ్డుకొని వెనక్కి పంపించినట్లు వస్తున్న ఆరోపణల వెనుక ఎవరున్నారు భూమి హద్దుల యజమాన్య హక్కుల ప్రభుత్వ రికార్డులు గతంలో ఏర్పాటు చేసిన బోర్డు తొలగింపు మట్టి తవ్వకాలపై రెవెన్యూ అధికారులు సమగ్రహ నిర్వహణ జరిపి వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని స్థానికులు కోరుతున్నారు

మంచిర్యాల లో సెప్టెంబర్ 8,9న అఖిలభారత రైతుకులి సంఘం (ఏఐకేఎంఎస్)రాష్ట్ర మహాసభ ని జయప్రదం చేయండి

ఇల్లందు మండలం, కొమరారం లో గోడపత్రికల ఆవిష్కరణ..

మెండోరా మండల **ఆగస్టు 30 నిజం న్యూస్:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,ఇల్లందు మండలం, కొమరారం లో అఖిల భారత రైతుకూలీ సంఘం ఏఐకేఎంఎస్. మండల కార్యవర్గ సమావేశం ఆగస్టు 30న,మూడు మాలు అధ్యక్షతన కొమరారం లో జరిగింది. ఈ సమావేశంలో అఖిల భారత రైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు చంద్రా రెడ్డి, ఏఐకేఎంఎస్,రాష్ట్ర కమిటీ సభ్యుడు తుపాకుల నాగేశ్వరావు పాల్గొని ప్రసంగించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 8, 9 తేదీలలో మంచిర్యాలలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నారు. ఈ సభలకు ఇల్లందు మండలం మండలం నుండి 15మంది ప్రతినిధులు ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసీల చట్టబద్ధ , సాంప్రదాయలి హక్కులను పాలకవర్గాలు కాల రాస్తున్నాయి అని అన్నారు. ముఖ్యంగా 1/70 చట్టాన్ని సవరించి ఆదివాసీల, గిరిజనుల భూములను, ఎస్సీ , బీసీ పేద రైతుల భూములను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది అని,ఈ చట్ట సవరణను ఐక్యంగా ఎదుర్కోవాలని ఎస్సీ.ఎస్టీ. బీసీ. పేద రైతులకు పిలుపునిచ్చారు.. ఎన్నికల సందర్భంలో పాలకవర్గాల కు మద్దతు నిచ్చే సంఘాలు తమ వైఖరిని మార్చుకోవాలని... విప్లవ ప్రజా సంఘాలు చేసే పోరాటంలో భాగస్వాములు కావాలని వారు కోరారు, ఇల్లందు మండలంలో కరువు పరిస్థితులను శాశ్వతంగా నివారించుటకు సీతారామ ప్రాజెక్ట్ ని నిర్మించి రోళ్లపాడు వద్ద రిజర్వాయర్ ని ప్రభుత్వం నిర్మించాలని , సీతారామ ప్రాజెక్టు ఎత్తిపోతల నీళ్లను పాత ప్రణాళిక ప్రకారం ఇల్లందు, గుండాల బయ్యారం ఏజెన్సీ ప్రాంత ప్రజలకూ సాగు నిరు ను అందించాలని,కాల్వ ల ద్వారా తెచ్చి చెరువులు, కుంటలు నింపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యాప్ సిస్టం ద్వారా యూరియాను రైతులకు అందించే ప్రభుత్వ పథకాన్ని రద్దు చేయాలని కోరారు. ఈ యాప్ వలన గిరిజన రైతులు యూరియా పొందలేక తీవ్రంగా నష్టపోతున్నారని,25,000 ఖర్చు చేసి స్మార్ట్ ఫోన్లు కొనలేక పోతున్నారని,సిగ్నల్ సమస్య కూడా ఉందని, యూరియా అందకపోవటం వలన సుదూర ప్రాంతాల నుండి బ్లాకులో కట్టకు వెయ్యి రూపాయల చొప్పున చెల్లించి బ్లాకులో కొనాల్సి వస్తుంది.. రవాణా ఖర్చు చేయాల్సి వస్తుంది.. ఏజెన్సీలోని ఎస్సీ. బీసీ. పేద రైతులకు యూరియా అందటం లేదని, ఇల్లందు కు రైల్వే లైన్ ను పునరుద్దరణ చేసి ఇల్లందు కు రైలు ను నడపాలని, అభివృద్ధి పేరుతో జరుగుతున్న ఈ విధ్వంసాన్ని అడ్డుకోవాలని రైతులకు పిలుపునిచ్చారు. పర్యావరణ సమస్య కూడా వస్తుందని, తెలంగాణ రాష్ట్రానికి

ఊపిరితిత్తులుగా...

ఉన్న ఈ జిల్లాలోని అడవులు ధ్వంసం కానున్నాయి. ఆదివాసీల హక్కులు, భూములను కాపాడుకొనుటకు పేద వర్గంలోని అన్ని కులాల, అన్ని వర్గాలప్రజలు ఐక్యంగా సమరశీల పోరాటాలకు ముందుకు రావాలని... అఖిలభారత రైతు కూలీ సంఘం మండల కార్యవర్గ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మూడు మాలు, ఏఐకేఎంఎస్ ఇల్లందు మండల అధ్యక్షుడు, గోగ్గేలా రాజు, బానోత్ సంతు, వాంకుడోతూ శ్రీను, చింత భాస్కర్, చిన్న స్వామి, వెంకటేశ్వర్లు, లింబ్య,గణపరపు వెంకటనర్సయ్య పాల్గొన్నారు.. ఈ సందర్భంగా రాష్ట్ర మహాసభల గోడ పత్రికలను అఖిల భారత రైతుకుల సంఘం ఇల్లందు మండల కార్యదర్శి పూణేమ్ కోటన్న, ఇల్లందుల మండల అధ్యక్షులు మూడు మూలు పలువురు నాయకులు గోడపత్రికలను ఆవిష్కరించారు.

సీఎం రేవంత్ పాలనపై పగలెన్నో..!?

కాంగ్రెస్లో కష్టంగా నెట్టుకొస్తున్న సీఎం...!
సీఎంకు సహకరించని కొంతమంది మంత్రులు!?
వర్గపోరుతో తల పట్టుకుంటున్న వైనం!
కొండ సురేఖపై వేటు వేయకపోతే పరిస్థితి ఏంటి!?
మన సీఎం మరింత చులకనగా మారనున్నారా..!?
రాజగోపాల్ రెడ్డి రాజకీయంతో తప్పటడుగులేస్తున్న ప్రభుత్వం!!
సీఎం ఐదేళ్ల పాలన కొనసాగించేనా..!?
మల్దే శ్రీశైలం ???

నల్లమల్ల పులిబిడ్డ సీఎం రేవంత్ రెడ్డి పాలనపై రాజకీయ "పగలు" అలుముకున్నాయి! కక్ష సాధింపు.. వర్గ పోరు.. కుట్రలు కుతంత్రాలతో కాంగ్రెస్ పాలన తప్పటడుగులేస్తుంది.! సీఎం రేవంత్ రెడ్డికి సహకరించేందుకు.. సీఎంగా ఆయన తీసుకునే నిర్ణయాలకు కట్టుబడి ఉండేందుకు కేబినెట్ లో కొంతమంది మినిస్టర్స్ కూడా సహకరించడం లేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.! కాంగ్రెస్ పార్టీలో సీఎం రేవంత్ రెడ్డి పోరాటం రోజురోజుకు ఒంటరి అయిపోతుంది.! సీఎం చెబితే మంత్రులు వినడం దేవుడెరుగు.. కనీసం కొంత మంది ఎమ్మెల్యేలు కూడా వినీ విననట్లు వ్యవహరిస్తున్నారన్న అపవాద నెలకొంది.! సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలను పెడచెవిన పెట్టడం దేనికి సంకేతమో అర్థం కాని పరిస్థితి ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. రాజకీయ ఒత్తిడితో.. పాలన అస్తవ్యస్తంతో రేవంత్ రెడ్డి "ప్రజా పాలన" ను నెట్టుకు రాలేకపోతున్నారు.! ముందు చూస్తే నొయ్యి.. వెనక చూస్తే గొయ్యి.. అన్న చందంగా సీఎం రేవంత్ రెడ్డిని పరిస్థితి తయారయిందని, సీఎంను ముప్పు తిప్పలు పెడుతున్నట్లు పలువురు మేధావులు, రాజకీయ కురవృద్ధులు భావిస్తున్నారు.!

రాజగోపాల్ రెడ్డి రాజకీయం రస"ఒత్తర" వ్యూహం..!?

మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి రాజకీయం రోజురోజుకి రసవత్తరంగా మారుతుంది.! సీఎం రేవంత్ రెడ్డి వర్సెస్ రాజగోపాల్ రెడ్డి అన్న చందంగా తయారైపోయింది.! రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రాకుండా సీఎం అడ్డుకుంటున్నారన్న అక్కసతో కాంగ్రెస్ పార్టీలో, ప్రభుత్వంలో రోజురోజుకు వివాదం జఠిలమవుతుంది.! ఎవరికివారు పెత్తందారి పోకడలు పోతూ ఎవరి రాజకీయాలు వారు చేస్తూ సీఎం పాలనకు, పార్టీ నాయకత్వానికి నిద్రలు లేని రాత్రులు చేసేస్తున్నారు..! పరిస్థితులకు తగ్గట్టుగా సీఎం రేవంత్ రెడ్డి వ్యతిరేకులను ఒక్కతాటిపైకి తెచ్చి రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తున్నారు..! రాజకీయ క్రీడా ప్రాంగణంలో బంతిని ఒక్కోసారి సిక్సర్ గా, పోరుగా మలుచుతున్నారు. కొంతమంది మినిస్టర్లు కూడా రాజగోపాల్ రెడ్డికి సహకరించడంతో రాజగోపాల్ రెడ్డి పద్మవ్యూహ "చక్రం" తిప్పుతున్నారన్న ఊహాగానాలు ఊపొందుకుంటున్నాయి.!

కొండా సురేఖపై వేటు వేయకపోతే పరిస్థితి ఏంటి..!?

సీఎం రేవంత్ రెడ్డిపై మినిస్టర్ కొండ సురేఖ కూతురు బహిరంగ విమర్శలు చేయడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.! ఈ వ్యాఖ్యలపై భగ్గుమన్న పలువురు కాంగ్రెస్ శ్రేణులు, ప్రజాప్రతినిధులు తీవ్రంగా ఆమె వ్యాఖ్యాలను ఖండించారు. రాష్ట్ర సీఎంను పట్టుకొని మినిస్టర్ కూతురు ఆ విధంగా వ్యాఖ్యలు చేశారంటే కాంగ్రెస్ పార్టీలో.. పాలనలో ఎంత సమన్వయ లోపం ఉందో ఇట్టే అర్థమవుతుంది.! మిస్టర్ కూతురు సీఎంను టార్గెట్ చేసి పెద్ద ఆరోపణలు చేయడం సమంజసం కాదని, వెంటనే సదరు మంత్రిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే మంత్రి పదవి నుంచి తొలగించాలని కొందరు ఎమ్మెల్యేలు సైతం ప్రెస్ మీట్ లు పెట్టి డిమాండ్ చేశారు. రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సైతం సదరు మినిస్టర్ పై తగు చర్యలు తీసుకోవాలని ఏఐసీసీ అధ్యక్షుడికి సిఫారస్ తో కూడిన నివేదికను కూడా సమర్పించారు. దీంతో రంగ ప్రవేశం చేసిన పలువురు ప్రజాప్రతినిధులు, మినిస్టర్లు, మంత్రి కొండ సురేఖపై ఎలాంటి క్రమశిక్షణ చర్యలు తీసుకోవద్దని మల్లికార్జున ఖర్గే దృష్టికి తెచ్చినట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.! ఇక్కడ కూడా సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని నీరు గార్చేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్లు వినికిడి.! రాఖీ పండుగకు సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి మంత్రి కొండా సురేఖను పంపించి.. కట్టే విరగవద్దు.. పాము చావొద్దు..! అన్న చందంగా సీఎం స్థానాన్ని పరిమితం చేయడానికి వ్యూహ ప్రతి ఊహాల్లో భాగమేనని కొందరు రాజకీయ విశ్లేషకులు అనుమానిస్తున్నారు.!

సీఎం.. ఐదేళ్ల పాలన నెట్టుకొచ్చేనా..!?

ప్రజా ఆకర్షణ గల నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి ఇలాంటి క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొని తన ఐదేళ్ల పదవీ కాలాన్ని ఎలా నెట్టుకోస్తారనేది అతిపెద్ద ప్రశ్నగా మారింది.! కాంగ్రెస్ పార్టీలో ఉన్న వర్గపోరు అందుకు కొంతమంది మినిస్టర్లు కూడా సహకరించని నేపథ్యంలో రేవంత్ రెడ్డికి పుండు మీద కారం చల్లినట్లు అవుతుంది.! రాష్ట్ర ప్రజా శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని పాలన అందించాలా? కాంగ్రెస్ పార్టీలో కొంతమంది చేస్తున్న కుట్రలు కుతంత్రాలు.. ఒంటెద్దు పోకడలతో సతమతం కావాలో అర్థం కాని రాజకీయ అన్నిక్షితి నెలకొంది.! అంతేకాకుండా మరికొంతమంది కాంగ్రెస్ పెద్దలు, పార్టీ ప్రజా ప్రతినిధులు ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా మాట్లాడడమే కాకుండా మాజీ సీఎం కేసీఆర్ కు సైతం సానుభూతి చూపించే విధంగా పలుకులు పలుకుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.! ఏది ఏమైనప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి పాలనా పరిస్థితి రోజురోజుకు క్లిష్టంగా మారుతుంది..! పాలన వ్యవహారాలు పలుచగా అవుతున్నాయి! ఆయన నిర్ణయాన్ని ఆదేశాలను.. బేఖాతరు చేస్తున్నారు.! ఎవరి రాజకీయ ఉనికి వారు చాటుకునేందుకు చాప కింద నీరులా వ్యూహ ప్రతివ్యూహాలు రచిస్తున్నారు..! అంతుచిక్కని కాంగ్రెస్ పార్టీ వర్గపోరు.. ఇప్పుడు ప్రజా పాలనకు, ప్రజా శ్రేయస్సుకు అవరోధం కాకుండా చూడాల్సిన బాధ్యత ఇటు ప్రభుత్వంపై, అటు కాంగ్రెస్ పెద్దలపై ఎంతైనా ఉందని సూచిస్తున్నారు.!

మల్దే శ్రీశైలం సీనియర్ జర్నలిస్ట్ ???

వెల్గటూర్ గ్రామంలో జర్మనీ టెక్నాలజీతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం

మెండోరా, **ఆగస్టు 30 నిజం న్యూస్:** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మెండోరా మండల కేంద్రంలోని వెల్గటూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ జర్మనీ టెక్నాలజీతో నూతన ఇంటి నిర్మాణానికి ఉప సర్పంచ్ పోరం మండల అధ్యక్షులు బద్దం శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టారు. సంప్రదాయ నిర్మాణ పద్ధతులతో పోలిస్తే తక్కువ సమయంలో ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసే విధంగా ఈ ఆధునిక సాంకేతిక విధానాన్ని అమలు చేస్తున్నారు. ఈ టెక్నాలజీ ద్వారా నిర్మాణ పనుల్లో వేగం పెరగడంతో పాటు నిర్మాణ నాణ్యత, పటిష్టత, మన్నికకు ప్రాధాన్యత లభిస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంతింటి కలను సాకారం ఆకర్షణగా నిలిచింది.

కంగ్టిలో ఘనంగా శ్రీ సిద్దేశ్వర స్వామి దేవాలయ ధ్వజస్థంభ ప్రతిష్ఠ మహోత్సవం పాల్గొన్న వివిధ ప్రాంతాల భక్తులు

కంగ్టి **ఆగస్టు 30 నిజం న్యూస్:** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల కేంద్రంలోని మూడు రాష్ట్రాల సరిహద్దు లో త్రివేణి సంఘమంగా పిలువబడే శ్రీ సిద్దేశ్వర స్వామి దేవాలయంలో ధ్వజస్థంభ ప్రతిష్ఠ మహోత్సవం భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు, వేద మంత్రోచ్చారణలతో ధ్వజస్థంభ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని వైభవంగా చేపట్టారు. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో దేవాలయానికి చేరుకుని శ్రీ సిద్దేశ్వర స్వామిని దర్శించుకున్నారు. పూజారులు సంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ధ్వజస్థంభ ప్రతిష్ఠను పూర్తి చేశారు. ఈ మహోత్సవం సందర్భంగా దేవాలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. భక్తులు స్వామివారి ఆశీస్సులు పొందుతూ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ మరియు గ్రామ పెద్దలు ప్రజలు యువకులు, భక్తులు, దేవాలయ కమిటీ సభ్యులు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

కోయిల్ సాగర్ నీటిని విడుదల చేయాలి

అమరచింత రైతు సంఘం నాయకుల డిమాండ్.

వనపర్తి జిల్లా: **ఆగస్టు 30 నిజం న్యూస్:** కోయిల్ సాగర్ నీటిని అమరచింత చెరువులకు నీటిని విడుదల చేయాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం కోయిల్ సాగర్ పంప్ హౌస్ నుండి అమరచింత పరిసర చెరువుల కుంటలకు నీటిని విడుదల చేయాలని కోయల్ సాగర్ పంప్ హౌస్ ను సందర్శించారు. కోయిల్ సాగర్ లిఫ్ట్ పంపు హౌస్ నుండి ఉంద్యాల చెరువుల మీదుగా అమరచింత పెద్ద చెరువులకు, పరిసరాల ప్రాంతాల చెరువుల కుంటలకు నీటిని విడుదల చేయాలని రైతు సంఘం నాయకులు రాజకీయ పార్టీల నాయకుల డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. అమరచింత పరిసరాల ప్రాంతాల సమీపంలో కృష్ణ నాది పారుతున్న రైతుల భూములకు మాత్రం సాగునీరు అందడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉంద్యాల చెరువు మీదుగా అమరచింత పైన ఉన్న కాల్వ ద్వారా అన్నాయి కుంట, నాగులకుంట లకు కోయిల సాగర్ నీరు రావడానికి అవకాశాలు ఉన్నాయని కనుక ప్రభుత్వం నీటిపారుదల శాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని వ్యవసాయ పొలాలకు నీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జింక సువర్ణ రవికుమార్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు రవికాంత్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు కే లక్ష్మీనారాయణ, కోదండ రెడ్డి, ఆంజనేయులు, రాఘవేంద్ర, రఘు, ఉప్పరి రంగన్న, చిన్న అంజి, చిన్న కురుమన వీరి తోపాటు పలువురు పాల్గొన్నారు.

వాహనదారులు హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలి

వినూత్న ఆలోచనతో నూతన వధూవరులకు హెల్మెట్ కానుక

వనపర్తి బ్యూరో **ఆగస్టు 30 నిజం న్యూస్:** వనపర్తి జిల్లా కేంద్రంలో కొత్తకోట మండలం లోని సంకిరెడ్డిపల్లి గ్రామంలో వివాహ వేడుకల్లో ప్రేమ్ టైలర్స్ నానమోని మన్నెం కుటుంబ సభ్యులతో కలిసి నవీన్, శ్రీలత వివాహ వేడుకల్లో అదివారం నవ వధూవరులకు హెల్మెట్ బహుమతిగా ఇచ్చి మీరు ద్విచక్ర వాహనంపై వెళ్ళినప్పుడు ఇద్దరు హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని ఆయన కొని ఆడారు . తరచు రోడ్డు ప్రమాదాల్లో హెల్మెటు కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారని . చాలామంది ద్విచక్ర వాహనంపై వెళ్ళినప్పుడు హెల్మెట్ ధరించకపోవడం వల్ల తల్లిదండ్రుల కడుపుకోత మిగిలిస్తూనారు . ప్రేమ్ టైలర్స్ నానమోని మన్నెం గత ఐదు సంవత్సరాల నుండి ఎన్నో పెళ్లి వేడుకల్లో పాల్గొని నవ వధువులకు హెల్మెట్ బహుకరిస్తూ అలాగే రక్తదానం చేసిన వారు కూడా హెల్మెట్ బహుకరించడం జరిగింది తన షాపులో కూడా బట్టలు కుట్టించిన కస్టమర్లకు కూడా హెల్మెట్ అందించడం జరిగింది. మనం ద్విచక్ర వాహనంపై వెళ్ళినప్పుడు హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని ప్రభుత్వం ట్రాఫిక్ పోలీస్లు వనపర్తి జిల్లా ఎస్పీ హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని పలు సందర్భాల్లో అవగాహన కార్యక్రమంలో ప్రేమ్ టైలర్ షాపు నందు పలు కార్యక్రమంలో హెల్మెట్ పై కార్యక్రమం నిర్వహించడం జరిగింది.అలాగే రాజకీయ నాయకుల ద్వారా కూడా హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని అని పలు కార్యక్రమంలో పాల్గొని కాటన్ బ్యాగులపై కూడా హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని అవగాహన కార్యక్రమంలో ఆయన ఉచిత బ్యాగులు కూడా పంపిణీ చేసిందు ఇట్టి కార్యక్రమంలో అన్నారం గ్రామ సర్పంచి ఎండి హియిదూ, మాజీ సర్పంచ్ గడ్డం రాములు, మండల రాముడు, వడ్డే సురేష్ కుమార్, తిరుపతయ్య కురుమయ్య మొదలగు పాల్గొన్నారు.

హాకీ మైదానం పనులు వేగవంతం చేయాలి

స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్



వనపర్తి బ్యూరో **ఆగస్టు 30 నిజం న్యూస్:** జాతీయ క్రీడా దినోత్సవం, హాకీ లెజెండ్ మేజర్ ధ్యాన్ చంద్ జన్మదిన సందర్భంగా వనపర్తి లో హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్నేహ పూర్వక హాకీ టోర్నీ లో వనపర్తి నియోజకవర్గ కశీటెస్టెడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ క్రీడాకారుడిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు వనపర్తి నియోజక వర్గంలో రాణిస్తున్నం అంటే కేవలం ఈ క్రీడా ప్రాంగణం హాకీ క్రీడ అని చెప్పడానికి గర్వంగా ఉందని తెలియ జేశారు.వనపర్తి జిల్లా హాకీ అసోసియేషన్ నుంచి జిల్లా వ్యాప్తంగా సుమారు 3200 మశీది హాకీ క్రీడా కారులు శిక్షణ లో రాణించారు.అందులో కొంత మంది క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత ఉద్యోగాలలో స్థిర పొందుతున్నారు.క్రీడలో అత్యదిక శాతం నిరుపేద మధ్య తరగతి కుటుంబాల పిల్లలు అత్యధిక సంఖ్యలో రాణిస్తున్నారు కనుక క్రీడ కారుకులకు ప్రత్యేక సహాయక నిధులు, స్పోర్ట్స్ కిట్స్ అందజేయడంతో పాటు అస్ట్రో టర్ఫ్ మైదానం ఏర్పాటు చేస్తే ఒలింపిక్స్ లో రాణించే క్రీడాకారులు వనపర్తి ప్రాంతం నుంచి ఉన్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర హాకీ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ గా బోలెమోని కుమార్ పదవి చేపట్టక క్రీడాకారులకు తగిన ప్రోత్సాహం అందిస్తూ వనపర్తి జిల్లా తరుపున రాష్ట్రశీలో అత్యశీత అధిక జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులను తయారుజేయడం పై అభినందించారు. ఈ కార్యక్రమంలో మన్యం యాదవ్ ప్రధాన కార్యదర్శి, శిరీష, హాకీ అకాడమీ కోచ్ లు జావీద్, సాగర్ సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

సైరాబాను ఫస్ట్ లుక్ విడుదల

హీరో ఆది సాయికుమార్ కథానాయకుడిగా నటిస్తున్న సరికొత్త తెలుగు చిత్రం 'సైరాబాను' ఫస్ట్ లుక్ పోస్టర్‌ను నేడు, స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా అఫీషియల్ గా రిలీజ్ చేశారు. ఈ సినిమాలో ఆది సాయికుమార్ సరసన 'మసూద' చిత్రంతో మంచి గుర్తింపు తెచ్చుకున్న బాంధవి శ్రీధర్ హీరోయిన్‌గా నటిస్తోంది. హాస్య మూవీస్ పతాకంపై ప్రముఖ నిర్మాత రాజేష్ దండా ఈ క్రేజీ ప్రాజెక్టును ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుండగా, ఈ చిత్రం ద్వారా ఫణి కృష్ణ సిరికి దర్శకుడిగా తెలుగు చిత్రసీమకు పరిచయం అవుతున్నారు. ఈ సినిమా విభిన్న సంస్కృతుల నేపథ్యంలో సాగే ఒక పవర్‌ఫుల్ అండ్ ఫ్రెష్ లవ్ స్టోరీగా తెరకెక్కుతోంది. హిట్ అండ్ హిట్ కామెడీ, ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామా ఎలిమెంట్స్‌తో రూపొందుతున్న ఈ చిత్రానికి ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ శేఖర్ చంద్ర స్వరాలను అందిస్తున్నారు. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ మూవీకి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే చిత్ర యూనిట్ ప్రకటించనుంది. అయితే పోస్టర్‌లోని నేపథ్యం కథను మరింత ఆసక్తికరంగా మారుస్తోంది. ఒకవైపు హిందూ దేవాలయం, మరోవైపు ఇస్లామిక్ శైలిలో నిర్మించిన కట్టడం రెండు విభిన్న ప్రపంచాలను ఒకే ఫ్రేమ్‌లో నిలబెట్టినట్లుగా అనిపిస్తోంది. మధ్యలో ఎగురుతున్న తెల్ల పావురాలు శాంతి, ప్రేమకు ప్రతీకగా నిలుస్తూ పోస్టర్ లుక్ మాత్రం ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఈ సినిమాలో హీరో ఆది సాయికుమార్ పక్కా తెలుగు సాంప్రదాయాలు, పద్ధతులు ఉన్న కుటుంబానికి చెందిన యువకుడిగా నటిస్తున్నారు. అలాగే, హీరోయిన్ బాంధవి శ్రీధర్ ఆధునిక ఆలోచనలు ఉన్న ముస్లిం యువతి (సైరాబాను) పాత్రలో కనిపిస్తున్నారు. వేర్వేరు నేపథ్యాలు, ఆచారాలు ఉన్న ఈ ఇద్దరి మధ్య ప్రేమ ఎలా చిగురించింది, వారి ప్రేమను గెలిపించుకోవడానికి ఎలాంటి ఇబ్బందులు పడ్డారు అనేదే ఈ సినిమా కథాంశంగా తెరకెక్కుతున్నట్లు తెలుస్తోంది. దర్శకుడు ఫణి కృష్ణ సిరికి ఈ ప్రేమకథను ఎమోషనల్‌గానే కాకుండా, రెండు కుటుంబాల మధ్య జరిగే హిట్ అండ్ హిట్ ఫ్యామిలీ కామెడీ ఎంటర్‌టైనర్‌గా కూడా తెరకెక్కిస్తున్నారు.

కట్టలు తెంచుకున్న రోమాన్స్.. హుషారు పిట్టలు !

యువతరమే లక్ష్యంగా తీర్చిదిద్దిన తాజా చిత్రం 'హుషారు పిట్టలు'. ఏషియన్ సురేశ్ ఫిల్మ్స్ లాంటి పెద్ద సంస్థ దీన్ని స్వయంగా విడుదల చేస్తుండటం.. ప్రేక్షకుల దృష్టి ఈ సినిమాపై పడింది. రవి (అన్ష్) టాపర్. చిన్నతిలో స్కూల్ ఫస్ట్. చదువు తప్ప మరో ధ్యాస లేని ఆ కుర్రాడిని.. ఊళ్లోని బాలు గ్యాంగ్ బూతు వీడియోలు చూపించి చెడగొడుతుంది. దీంతో పుస్తకాల్ని పక్కన పెట్టేసి అమ్మాయిల్ని పడేసే పనిలో పడతాడు. ఈ క్రమంలోనే అదే ఊరిలో ఉండే చిట్టి (నావని గణేశిరప)ని ఇష్టపడతాడు. అప్పటికే అతనిపై ఆకర్షణతో ఉన్న ఆమె కూడా అతనికి దగ్గరవుతుంది. పరిపక్వత లేని ఆ వయసులో వాళ్లిద్దరూ హద్దులు దాటేస్తారు. ఓరోజు అలా కలిసి ఉండగా తల్లిదండ్రులకు దొరికిపోతారు. మరి ఆ తర్వాత ఏమైంది? తమ పిల్లల్ని అలా చూడకూడని స్థితిలో చూసిన ఆ తల్లిదండ్రులు ఏమైపోయారు? ఆ బాధని గుండెల్లో దాచుకుని ఎలాంటి కఠిన నిర్ణయాలు తీసుకున్నారు? ఓవైపు అమ్మానాన్నల వ్యతిరేకతను.. సమాజం నుంచి ఎదురయ్యే ఛీత్కారాలను ఎదుర్కొంటూ ఆ జంట తమ ప్రేమ కోసం ఏం చేశారు? దాని వల్ల వాళ్ల జీవితాల్లో చోటు చేసుకున్న పరిణామాలేంటి? ఆఖరికి వాళ్లు ఒక్కటయ్యారా.. లేదా? చిన్న వయసులో తెలిసీ తెలియక చేసిన తప్పు వల్ల ఆఖరికి వాళ్ల జీవితాలు ఎలా మారాయి? అన్నది మిగిలిన కథ. ఇది యువతరం లక్ష్యంగా రూపొందిన సినిమా. టీజర్.. ట్రైలర్‌లతోనే ఈ చిత్ర కంటెంట్ ఏంటి? ఎంత బోల్డ్‌గా ఉండబోతుందనే దానిపై స్పష్టత ఇచ్చేశారు. 'ఐని స్వామి', 'ఊరోళ్లు..' లాంటి చిత్రాల ఫాయల్లోనే సాగుతుంది. సినిమాలో సింహభాగం అడల్ట్ కంటెంట్‌తో నవ్వులు పంచి.. ఆఖరిలో ఎమోషనల్ టచ్‌తో చిన్న సందేశం ఇచ్చి ప్రేక్షకుల్ని థియేటర్ నుంచి బయటికి పంపుతుంది. ఇది పిల్లలతో పాటు తల్లిదండ్రులు చూడాల్సిన చిత్రమే అయినప్పటికీ.. ఆ అడల్ట్ కంటెంట్‌ని స్వీకరించే సాహసం చేస్తారా అన్నది సందేహమే. నాయకా నాయికల పాత్రల పరిచయం.. ఒకరిపై ఒకరికి ఆకర్షణ.. ఫోన్ ముచ్చట్లు.. హద్దులు దాటి దగ్గరయ్యేందుకు చేసే ప్రయత్నాలు.. కథలో సంఘర్షణని రగిలించేలా ఉంటాయి. అంత వరకు సాటుమాటుగా సాగిన రవి – చిట్టీల వ్యవహారం బట్టబయలు చేయడంతో ద్వితీయార్థం ఆసక్తికరంగా మొదలవుతుంది. కాకపోతే ఆయా సన్నివేశాలన్నీ ఊహలకు అందేలా ఉంటాయి. ఇక ఎప్పుడైతే వీళ్లు రెడ్ హ్యాండెడ్‌గా ఇంట్లో వాళ్లకి దొరికిపోతారో అక్కడి నుంచి కథ సీరియస్ టోన్‌లోకి టర్న్ తీసుకుంటుంది. రవి – చిట్టి తప్పటడుగులు వేయడం వెనకున్న కారణాల్ని బలంగా చెప్పే ప్రయత్నం చేశారు. పిల్లలు ఎదురుగా తల్లిదండ్రులు చేసే పనులు వాళ్ల వ్యక్తిత్వాలపై ఎలాంటి ప్రభావం చూపిస్తాయి.. అది గాలికాని.. తప్పుడు స్నేహాలు, సెల్ ఫోన్ వాడకం వాళ్లని ఎలా తప్పుడు దారుల్లో నడిచేలా పురిగొల్పుతాయన్నది కళ్లకు కట్టినట్లు చూపించారు. పరిణతి లేని ప్రేమికుల్లా ఆ రెండు పాత్రల్లో అన్ష్, నావని సహజమైన నటనతో అద్భుతంగా ఒదిగిపోయారు. రొమాంటిక్ సీన్స్ తో పాటు భావోద్వేగ భరిత సన్నివేశాల్లోనూ మెప్పించారు. ముఖ్యంగా చిట్టి పాత్రలో నావని చెప్పే డైలాగ్స్.. శైలు పాత్రని ఇబ్బంది పెడుతూ తను చేసే హంగామా యువతకి బాగా వినోదాన్ని పంచిస్తుంది. కథానాయిక తండ్రి పాత్రలో గోవర్ధన్, హీరో తల్లిదండ్రులుగా సునీత, రమేష్ ఆకట్టుకుంటారు. ఇది తెలిసిన కథే అయినా.. యువతరాన్ని ఆకట్టుకునేలా మలచడంలో దర్శకుడు విజయం సాధించాడు.

శ్రీవిష్ణు 'కామ్రేడ్ కళ్యాణ్' రిలీజ్ డేట్ ఫిక్స్.. ఆసక్తికరంగా ఫస్ట్ లుక్

విభిన్నమైన కథలు, ప్రత్యేకమైన పాత్రలతో ప్రేక్షకులను అలరించే టాలీవుడ్ హీరో శ్రీవిష్ణు నటిస్తున్న తాజా చిత్రం 'కామ్రేడ్ కళ్యాణ్'. స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా ఈ చిత్రానికి సంబంధించిన మేజర్ అప్‌డేట్‌ను మేకర్స్ అధికారికంగా విడుదల చేశారు. ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా అక్టోబర్ 9న గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. విప్లవం సృష్టించడానికి కాకుండా, థియేటర్లలో పూర్తి స్థాయి నవ్వుల విప్లవాన్ని పంచడానికి 'కామ్రేడ్ కళ్యాణ్' వస్తున్నాడని చిత్ర యూనిట్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. 1990ల కాలం నాటి వింటేజ్ ఫ్లేవర్‌లో.. ఆంధ్రా-ఒడిశా సరిహద్దులోని మారుమూల నేపథ్యంతో ఈ పీరియడ్ యాక్షన్ కామెడీ ఎంటర్‌టైనర్ తెరకెక్కుతోంది. ఈ చిత్రంలో శ్రీవిష్ణు సరసన మహిమా నంబియార్ కథానాయికగా నటిస్తుండగా, సత్య, ముక్కు అవినాష్‌తో పాటు పలువురు ప్రముఖ తారాగణం కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి జానకిరామ్ మారెళ్ల దర్శకత్వం వహిస్తుండగా, కోన వెంకట్ సమర్పిస్తున్నారు. వెంకట కృష్ణ కర్నాటి, సీత కర్నాటి నిర్మాతలుగా వ్యవహరిస్తున్న ఈ సినిమాకు విజయ్ బుల్గానిన్ సంగీతం అందిస్తుండగా, భాస్కరభట్ల సాహిత్యం సమకూరుస్తున్నారు. విభిన్నమైన మాస్ లుక్‌లో శ్రీవిష్ణు కనిపిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన ప్రమోషన్ కార్యక్రమాలను త్వరలోనే మరింత వేగవంతం చేయనున్నారు.

ది ఇండియన్ బార్డర్.. దేశభక్తి ఉప్పొంగేలా 'జిందా రహేన్ తో డ్యూటీ' సాంగ్

ఆదిత్య మీనన్, అజయ్, మురళీమోహన్, కిరణ్ యాష్లగడ్డ, ఆదర్శ సింధు తులాచి, మేఘ శ్రీ లీడ్ రోల్స్‌లో నటిస్తోన్న చిత్రం ది ఇండియన్ బార్డర్. డీఎస్ బాషా డైరెక్ట్ చేస్తున్నారు. ఈ మూవీ నుంచి ఇండిపెండెన్స్ డే కానుకగా 'జిందా రహేన్ తో డ్యూటీ' అంటూ సాగే సాంగ్‌ను లాంచ్ చేశారు. డీఎస్ బాషా రాసిన ఈ పాటను ఆనంద్ మంత్ర కంపోజిషన్‌లో శర్వాణి పాడారు. సరిహద్దులో జవాన్ల త్యాగాలు, ధైర్య సాహసాలను గుర్తు చేసేలా.. నరనరాల్లో దేశ భక్తిని రగిల్చేలా సాగుతోంది. పాండ్రీవా వార్ టైంలో తనలో ఈ కథ పుట్టిందని సాంగ్ ఈవెంట్‌లో రైటర్ కమ్ హీరో కిరణ్ యాష్లగడ్డ అన్నారు. డీఎస్ భాషా కథకు ఓ రూపాన్ని తీసుకొచ్చారు. సైనికుడు, సైనికుడి భార్య చేసే త్యాగాలను ఈ సినిమాలో చూపించామన్నారు. ది ఇండియన్ బార్డర్ సైనికుడి త్యాగం, ఆలోచనలు, గొప్పదనం చెప్పేలా ఉంటుందని డైరెక్టర్ డీఎస్ బాషా అన్నారు. అందుకే ఈ సాంగ్‌ను కూడా సైనికుడికి అంకితం చేసేలా తీశాం. మనమంతా ఈ రోజు ఇక్కడ సంతోషంగా ఉన్నామంటే.. అందుకు కారణం సైనికుడు చేసే త్యాగమే. కిరణ్ చెప్పిన కథ నాకు చాలా బాగా నచ్చింది. ఇంత మంచి కథలో భాగమవ్వడం నాకు సంతోషంగా ఉందని డైరెక్టర్ డీఎస్ బాషా చెప్పుకొచ్చారు.



విజయ్ రణబాలి నుంచి పోస్టర్ విడుదల

స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ నటిస్తున్న భారీ పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'రణబాలి' సినిమా నుంచి మేకర్స్ ఒక పవర్‌ఫుల్ పోస్టర్‌ను విడుదల చేశారు. దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రం 1854–1878 కాలంలో రాయలసీమ నేపథ్యంలో బ్రిటిష్ పాలన పాలనకు వ్యతిరేకంగా సాగే చారిత్రక పోరాటం ఆధారంగా రూపొందిస్తున్నారు. 'మనదేశంలోని చరిత్రలోని అత్యంత సాహసోపేతమైన అధ్యాయం' అనే ట్యాగ్‌లైన్‌తో ఈ పోస్టర్ హైలైట్ అవుతోంది. ఈ పోస్టర్‌లో విజయ్ దేవరకొండ రక్తం, మట్టితో కూడిన యుద్ధ వీరుడి రూపంలో కనిపిస్తున్నారు. ఆయన పొడవుగా ఉన్న జుట్టు, మీసం, ఒంటిపై గాయాలు ఈ పాత్ర తీవ్రతను తెలియజేస్తున్నాయి. జాతీయ జెండా ఆయన భుజంపై ఒక యోధుడి కవచంలా కప్పబడి ఉంది. దీనికి ఉన్న రక్తపు మరకలు స్వాతంత్ర్య పోరాటంలోని త్యాగాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ఇక ప్రస్తుతం ఇందుకు సంబంధించిన లుక్ వైరల్‌గా మారింది. ఈ చిత్రంలో విజయ్ సరసన రష్మిక మందన్న నటిస్తుండగా, హాలీవుడ్ నటుడు ఆర్నాల్డ్ వోస్లూ (ది మమ్మీ ఫేమ్) కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.